ఓటీటీకి వచ్చేస్తోన్న కీర్తి సురేశ్ మూవీ

హీరోయిన్ కీర్తి సురేశ్ ప్రధాన పాత్రలో తెరకెక్కించిన చిత్రం రఘుతాత. ఈ మూవీకి సుమన్ కుమార్ దర్శకత్వం వహించారు. ఈ చిత్రాన్ని హోంబలే ఫిల్మ్స్ బ్యానర్‌పై నిర్మించారు. తమిళంలో తెరకెక్కించిన ఈ మూవీని తెలుగులోనూ థియేటర్లలో విడుదల చేయాలని భావించారు. కానీ అని వార్య కారణాలతో టాలీవుడ్‌లో విడుదల కాలేదు. తాజాగా ఈ మూవీ ఓటీటీకి వచ్చేందుకు సిద్ధమైంది. ఈ నెల 13 నుంచి తెలుగు ప్రేక్షకులకు డైరెక్ట్‌గా ఓటీటీ లోనే రఘు తాత అందుబాటులోకి రానుంది. ఈ సినిమా హక్కులను జీ5 దక్కించు కోగా.. తెలుగు, తమిళం,మలయాళం, కన్నడ భాషల్లో స్ట్రీమింగ్ కానుంది. ఈ విష యాన్ని జీ5 ట్విటర్ వేదికగా పంచుకుంది.ఆగష్టు 15న తమిళంలో విడుదలైన ఈ చిత్రం కోలివుడ్ ప్రేక్షకులను మెప్పించింది. హిందీ భాషను నేర్చుకోవడం తప్పనిసరి అనే విధానాన్ని వ్యతిరేకించడంతోపాటు మహిళలపై జరుగుతున్న పలు సంఘ టనలతో ఫ్యామిలీ ఎంటర్‌టైయినర్‌గా ప్రేక్షకుల ముందుకు తీసుకొచ్చారు. ఇందులో కీర్తి సురేశ్ హిందీకి వ్యతిరేకంగా పోరాడే మహిళ పాత్ర పోషించింది. మొదటి నుంచి హిందీ భాషను వ్యతిరేకిస్తూ వచ్చిన ఆమె ఫైనల్‌గా హిందీ ఎగ్జామ్ రాయాలని ఎందుకు నిర్ణయం తీసుకుందో ఈ మూవీ చూస్తేనే తెలుస్తుంది.

ముంబైలో దిగిన 'దేవర'

జూ ఎన్టీఆర్ కొరటాల శివ కాంబో నుంచి వస్తున్న సినిమా దేవర. సెప్టెంబర్ 27న తెలుగుతోపాటు, తమిళ, హిందీ, మలయాళ, కన్నడ భాషల్లో విడుదల కానుంది. ఇప్పటికే విడుదలైన సాంగ్స్ సినిమాపై భారీ అంచనాలు పెంచుతున్నాయి. అయితే, దేవర ట్రైలర్ సెప్టెం బర్ 10న విడుదల కానుంది. ఈ క్రమంలో ముంబైలో అడుగుపె ట్టాడు తారక్. ఆర్ఆర్ఆర్ హిట్ తర్వాత ఎన్టీఆర్ నుంచి వస్తున్న చిత్రం కావటంతో దేవరపై పాన్ ఇండియా రేంజ్‌లో భారీగా క్రేజ్ పెరిగింది. ఈ క్రమంలోనే మేకర్స్ కూడా ప్రమోషన్స్ కార్యక్రమా లు ప్రారంభించారు. బాలీవుడ్ నుంచే దేవర సినిమా ప్రమోషన్లను తారక్ ప్రారంభిస్తున్నాడు. ఇప్పటికే ముంబై చేరుకున్న ఆయన సె ప్టెంబర్ 10న ట్రైలర్ కార్యక్రంలో పాల్గొననున్నారు. ఇదే ఈవెంట్‌లో హిందీ మీడియాతో ఎన్టీఆర్‌తో పాటు దర్శకుడు కొరటాల శివ కూడా మాట్లాడే ఛాన్స్ ఉంది.

ధర్మతో దేవర

'దేవర' నార్త్ ఇండియా థియేట్రికల్ రైట్స్‌ని బాలీవుడ్ బడా నిర్మాణ సంస్థ ధర్మ ప్రొడక్షన్స్ సొంతం చేసుకున్న విషయం తెలిసిందే. కరణ్ జోహార్‌కి చెందిన ఈ నిర్మాణ సంస్థ మొదట 'బాహుబలి' సినిమాను బాలీవుడ్ పబ్లిక్‌లోకి బాగా తీసుకెళ్లింది. ఇప్పుడు 'దేవర' చిత్రాన్ని నార్త్ బెల్ట్‌లో విడుదల చేసేందుకు భారీ ధరకు రైట్స్‌ను సొంతం చేసుకుంది. దీంతో బాలీవుడ్‌లో దేవర వెనుదిరిగి చూసుకోవాల్సిన అవసరం లేదు. థియేటర్స్, ప్రమోషన్స్ అన్నీ ఈ సంస్థ పక్కాగా ప్లాన్ చేస్తుంది. ఒక సినిమాను కరణ్ జోహార్ అండ్ టీమ్ ఎలా పబ్లిక్‌లోకి తీసుకెళ్లిందో ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరమే లేదు. మరికొన్ని గంటల్లో విడుదల కానున్న దేవర ట్రైలర్ కోసం ఫ్యాన్స్‌తో పాటు బాలీవుడ్ కూడా ఎదురుచూస్తుంది.

సోనియా.. ఇంకో రతిక

నేను నీతులు చెప్తాను, కానీ పాటించను.. సోనియా ప్రవర్తన చూస్తున్న చాలామందికి ఈ డైలాగ్ గుర్తు రాక మానదు. ఎవరు ఏం మాట్లాడినా అందులో తప్పులు, పెడార్థాలు తీయడమే పనిగా పెట్టుకుం ది. పైగా హౌస్‌లోకి వచ్చిన కొత్తలో నిఖిల్ గురించి చెడుగా మాట్లాడి ఇప్పుడు అతడితోనే క్లోజ్‌గా ఉంటోంది.అంతేనా లైవ్‌లో విష్ణుప్రియ, యష్మి గురించి నిఖిల్‌కు నెగెటివిటీ ఎక్కిస్తోంది. మరోవైపు అతడి జుట్టుతో ఆడుకుంటూ.. మనం ఒక టీమ్ అంటూ.. జంట కలిపేసింది. ఇంకా తనతో సిగరెట్ అలవాటు కూడా మాన్పించే ప్రయత్నం చేసింది. సిగరెట్ తాగకుండా ఉంటే నువ్వేమడిగినా ఇస్తా నని బంపర్ ఆఫర్ ఇచ్చింది. మరోవైపుథ్వీ చేతిలో చెయ్యేసి మాట్లాడింది. ఇవన్నీ చూసిన జనాలు.. ఈమె ఇంకో రతిక అయ్యేలా ఉందని కామెంట్లు చేస్తున్నారు.

దసరా బరిలో వెట్టైయాన్ లిరికల్ సాంగ్ రిలీజ్



కోలీవుడ్ సూపర్‌స్టార్, తలైవా రజినీకాంత్ ప్రస్తుతం వెట్టైయాన్ చిత్రంలో నటిస్తున్నారు. ఈ చిత్రానికి టీజే జ్ఞానవేల్ దర్శకత్వం వహిస్తున్నారు. ఈ సినిమాను లైక్రా ప్రొడక్షన్స్ భారీ బడ్జెట్‌తో నిర్మి స్తున్నారు. ఇప్పటికే షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ చిత్రం దసరా బరిలో నిలిచింది. వచ్చేనెల 10 వ తేదీన ప్రపంచవ్యాప్తంగా రిలీజ్ కానుంది. ఇంకా నెల రోజులు మాత్రమే సమయం ఉండండతో మేకర్స్ దూకుడు పెంచారు. తాజాగా ఈ మూవీ నుంచి లిరికల్ వీడియో సాంగ్ రిలీజ్ చేశారు. మనసిలాయో అంటూ సాగే పాటను విడుదల చేశారు. ఈ సినిమాకు అనిరుధ్ రవిచందర్ సంగీతమందిస్తున్నారు. తాజాగా రిలీజైన లిరికల్ సాంగ్ తలైవా ఫ్యాన్స్‌ను ఓ ఊపు ఊపేస్తోంది. తలైవా కోసం తప్పుకున్న కంగువా..తమిళ స్టార్ హీరో సూర్య నటిస్తోన్న భారీ యాక్షన్ చిత్రం కంగువా. శివ దర్శకత్వంలో ఈ సినిమాను యూవీ క్రి యేషన్స్, స్టూడియో గ్రీన్ సంస్థలు భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్నాయి. ఇప్పటికే ఈ మూవీ రిలీజ్ డేట్‌ను కూడా మేకర్స్ అనౌన్స్ చేశారు. దసరా సందర్భంగా అక్టోబర్ 10న రిలీజ్ చేయనున్నట్లు అధికా రికంగా ప్రకటించారు. కానీ ఈ దసరాకు ఊహించని విధంగా సూపర్ స్టార్ రజినీకాంత్ రేసులోకి రావడంతో కంగువా మేకర్స్ కీలక నిర్ణయం తీసుకున్నారు. కంగువా విడుదలను వాయిదా వేస్తున్నట్లు ఓ ఈవెంట్‌లో సూర్య అధికారికంగా ప్రకటించారు

'మేనన్' తన ఇంటి పేరు కాదట..



వైవిధ్యమైన కథలు, పాత్రలతో మెప్పిస్తున్న నిత్యామేనన్ తన ఇంటి పేరు ప్రస్తుతం చిత్ర పరిశ్రమలో కథా బలమున్న పాత్రలను ఎంచుకునే అతి తక్కువమంది నటీమణుల్లో నిత్యామేనన్ ఒకరు. ధనుష్‌తో కలిసి ఆమె చేసిన 'తిరుచిత్రాంబలం' మూవీలో నటనకు గానూ ఉత్తమ నటిగా జాతీయ అవార్డుకు ఎంపికయ్యారు. ఈ క్రమంలో తాజాగా ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆసక్తికర విషయాన్ని పంచుకున్నారు. 'మేనన్' అనేది అసలు తన ఇంటి పేరు కాదని తెలిపి అందర్ని ఆశ్చర్యానికి గురిచేశారు.తన అసలు పేరు ఎన్ఎస్ నిత్య అని అన్నారు. తన తల్లిదండ్రులు నళిని, సుకుమార్ పేర్లలోని మొదటి అక్షరాలను తీసుకుని అలా పెట్టుకున్నట్లు తెలిపారు. తమ కుటుంబంలో ఎవరూ ఇంటి పేరును వాడరని తెలిపారు. ఎందుకంటే కులాన్ని పేర్లతో ముడిపెట్టడం ఇష్టం ఉండదన్నారు. నటిగా పలు చోట్లకు ప్రయాణాలు చేయాల్సి వస్తుందని పాస్‌పోర్ట్‌లో తన పేరుకు 'మేనన్' అని జత చేసినట్లు తెలిపారు. కేవలం న్యూమరాలజీ ఆధారంగా తన పేరు తర్వాత 'మేనన్'ను జత చేసినట్లు చెప్పడంతో ఆమె అభిమానులతో పాటు, నెటిజన్లు ఆశ్చర్య పోతున్నారు.తమ కుటుంబం మూడు తరలుగా బెంగళూరులోనే ఉంటోందని నిత్యామేనన్ వెల్లడించారు. పాఠశాలలో తన సెకండ్ లాంగ్వేజ్‌గా కన్నడ చదివినట్లు వివరించారు. 'చాలా మంది నేను మలయాళీ అనుకుంటారు. మేము బెంగళూరు వాసులం. ఇప్పటికీ షూటింగ్ కోసం విమాన టికెట్లు బుక్ చేయమని చెబితే, ప్రొడక్షన్ హౌస్ వాళ్లు ఫోన్ చేసి, 'కొచ్చి నుంచి చేయమంటారా' అని అడుగుతారు అంటూ నిత్యామేనన్ చెప్పుకొచ్చారు. ఇక సినిమాల విషయానికొస్తే ప్రస్తుతం ఆమె పాండిరాజ్ దర్శకత్వంలో విజయ్ సేతుపతితో కలిసి ఓ సినిమా చేస్తున్నారు. అలాగే జయం రవితో 'కాదలిక్క నేరమిల్లై'లోనూ నటిస్తున్నారు.

మంచి కథల్ని తీసుకొస్తూనే ఉంటా

చాలా ఏళ్ల తర్వాత కుటుంబ ప్రేక్షకులు, చిన్నారులతో థియేటర్లు కళకళలాడటం చూసి ఎంతో సంతృప్తి కలిగింది.35 చిన్న కథ కాదు' తరహా మంచి కథల్ని ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తూనే ఉంటా అన్నారు ప్రముఖ నటుడు రానా.చాలా ఏళ్ల తర్వాత కుటుంబ ప్రేక్షకులు, చిన్నారులతో థియేటర్లు కళకళలాడటం చూసి ఎంతో సంతృప్తి కలిగింది. '35 చిన్న కథ కాదు' తరహా మంచి కథల్ని ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తూనే ఉంటా'' అన్నారు ప్రముఖ నటుడు రానా. ఆయన సమర్పణలో ప్రేక్షకుల ముందుకొచ్చిన చిత్రమిది. నివేదా థామస్, విశ్వదేవ్, ప్రియదర్శి, గౌతమి, భాగ్యరాజ్ ప్రధాన పాత్రధారులుగా నటించారు. నందకిశోర్ ఈమని దర్శకత్వం వహించారు. సృజన్ యరబోలు, సిద్ధార్థ్ రాళ్లపల్లి నిర్మాతలు. ఈ నెల 6న విడుదలైన ఈ చిత్రం విజయవంతంగా ప్రదర్శితమవుతోంది. ఈ సందర్భంగా చిత్రబృందం ఆదివారం హైదరాబాద్‌లో విలేకర్ల సమావేశాన్ని నిర్వహించింది. రానా దగ్గుబాటి మాట్లాడుతూ ''దర్శకుడు నందకిశోర్ వల్లే ఈ సినిమా సాధ్యమైంది. తనలోని స్వచ్ఛతనీ, ఉత్సాహాన్ని ఈ సినిమాతో చాటి చెప్పాడు. నివేదా, విశ్వదేవ్, ప్రియదర్శి..ప్రతి ఒక్కరూ వాళ్ల నటనతో సినిమాని భుజాలపై మోశారన్నారు. నివేదా థామస్ మాట్లాడుతూ ఇది చిన్న సినిమా కాదని ప్రేక్షకులు చాటి చెబుతున్నారు. థియేటర్లలో సందడి ఎంతో తృప్తి నిచ్చింది'' అన్నారు. ''నటుడిగా నాకు తొలి విజయాన్నిచ్చిన చిత్రమిది. థియేటర్లలో పండగ వాతావరణం కనిపిస్తోంది'' అన్నారు విశ్వదేవ్. ఈ కార్యక్రమంలో చిత్రబృందం పాల్గొంది.

అందుకే నేను దూరంగా ఉన్నా

నేషనల్ క్రష్ రష్మిక మందన్నా ప్రస్తుతం పుష్ప 2లో కనిపించనుంది. బన్నీ సుకుమార్ కాంబోలో వస్తోన్న ఈ చిత్రంలో శ్రీవల్లిగా మరోసారి అభిమానులను అలరించనుంది. పుష్పకు సీక్వెల్‌గా వస్తోన్న ఈ సినిమా డిసెంబర్ 6న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో సంద డి చేయనుంది. ఆగస్టు 15న రిలీజ్ కావాల్సిన షూటింగ్ పెండింగ్‌లో ఉండడంతో వాయిదా పడిన సంగతి తెలిసిందే.అయితే తాజాగా రష్మిక చేసిన ట్వీట్ నెట్టింట వైరల్‌గా మారింది. చాలా రోజుల నుంచి సోషల్ మీడియాకు దూరంగా ఉన్నానని తెలిపింది. ఎందుకంటే గత నెల రోజులుగా యాక్టివ్‌గా లేకపోవడానికి ఓ కారణం ఉందని వెల్లడించింది. నాకు చిన్న ప్రమాదం జరిగిందని.. అందుకే సోషల్ మీడియాకు దూరంగా ఉన్నానని శ్రీవల్లి చెప్పుకొచ్చింది. డాక్టర్ల సలహాతో కోలుకున్నానని.. ప్రస్తుతం తాను ఇంట్లోనే ఉన్నట్లు పేర్కొంది. ఇకనుంచి నా రోజువారీ కార్యకలాపాలతో యాక్టివ్‌గా ఉంటానని రాసుకొచ్చింది.అంతే కాకుండా 'మీరు కూడా ప్రతి ఒక్కరూ ఆరోగ్యం పట్ల జాగ్రత్తగా వహించండి.. ఎందుకంటే ఈ జీవితం చాలా చిన్నది.. రేపు అనేది ఉంటుందో లేదో తెలియదు.. అందుకే ప్రతి రోజు సంతోషంగా జీవించండి' అంటూ అభిమానులకు సలహా ఇచ్చింది ముద్దుగుమ్మ. త్వరలోనే ఫుల్‌గా లడ్డులు తింటూ మరో అప్‌డేట్ ఇస్తానని ఫన్నీగా పోస్ట్ చేసింది రష్మిక. ఇది చూసిన నెటిజన్స్ క్రేజీ కామెంట్స్ చేస్తున్నారు.

కన్నప్ప టీం స్పెషల్ పోస్టర్



అధికారిక ఎక్స్ ఖాతాలో పోస్ట్ చేసింది. ప్రస్తుతం ఈ ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. కాగా.. ఈ చిత్రంలో ప్రభాస్, మోహన్‌బాబు, మోహన్ లాల్, శరత్ కుమార్, బ్రహ్మానందం లాంటి స్టార్స్ సైతం ముఖ్య పాత్రలు పోషిస్తున్నారు. శివ భక్తుడైన కన్నప్ప కథను ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తున్నారు. ఈ మూవీని తెలుగు, తమిళ, మలయాళ, కన్నడ, హిందీ, ఇంగ్లీష్ భాషల్లో రూపొందుతోంది.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY PURAM MAHESHWAR PRINTED AT HARI HARA ART PRINTERS, H.NO. 6-185, TOOPRAN, DIST. MEDAK, TELANGANA-502336. AND PUBLISHED AT H.NO. 4-50/18, KALLAKAL, VILL-KALLAKAL,(PO), KALLAKAL, (M) MANOHARABAD, DIST, MEDAK, TELANGANA-502336,
EDITOR : PURAM MAHESHWAR. RNI NO : TELTEL/2006/17154, CELL : 8008609999